విషయము సం: 30 :

రి.క.నం.245/82, ఎఫ్-1,

విషయము:- ప్లానింగు విభాగం - వుడా - డవలప్మెంటు కాస్టు వసూలు గూర్చి .

- - - - - -

నగరాభివృద్ధి సంస్థవారు లేఔట్లు క్రమబద్ధీకరణ బిల్డింగు ప్లానులు అనుమతి మంజూరు చేయుట, మొదలగునవి, అర్బన్ డవలప్మెంటు యాక్టు 1975 మరియు రూల్సు అనుసరించి, ఉడా ఏరియా పరిధిలోనున్న స్థలములు అందంగా ప్లానింగు బద్ధంగా తీర్చి దిద్దుటానికి అనుకూలంగా అనుమతి మంజూర్లు చేయు చున్నారు.

ఈ పరిస్థితిలో గాజువాక గోపాలపట్నం ఏరియాలో చాలా బిల్డింగు ప్లానులు అనుమతి కోసం, ఉడా ఆమోదం పొందని లేఔట్లు నుండి వచ్చినవి. ఆ లేఔట్లు క్రమబద్ధీకరణకు ఉడా వారికి పంపలేదు. ఈ తరుణంలో ఉడావారు, అట్టి అనుమతి పొందని లేఔట్లును క్రమబద్ధీకరణకు, అన్ని వసతులు కల్పించడానికి సంకల్పించారు. ఈ సందర్భంగా, డవలప్మెంటు కాస్టు వసూలు చేయుటకు కోసం ఎవరైతే అట్టి లేఔట్లు నుండి బిల్డింగు ప్లానులు అనుమతి కోసం పంపారో, అట్టి వారినుండి డవలప్మెంటు కాస్టు వసూలు చేయడం కోసం సంకల్పించారు. ఇలా వసూలైన మొత్తంలో నగరాభివృద్ధి యాక్టు సెక్షను 32 చాప్టరు 8 క్రింద అభివృద్ధి పనులు అనగా రోడ్లు, నీటి సరఫరా, విద్యుచ్ఛక్తి, మొదలగునవి కల్పించడానికి ఆ మొత్తం విని యోగించటానికి నిర్ణయం జరిగినది. ఈ సందర్భంగా ఉడావారు, రిజల్యూషను నం.46, తేది 9-2-81 న చ.గ. ఒక్కంటికి రూ.10/- లు వసూలు చేయటానికి నిర్ణయించడమైనది. ఆ వసూలు అయిన మొత్తం ఆ యా పంచాయితీలకు ఆయా లేఔట్లు అభివృద్ధి కొరకు, ఇవ్వడం జరుగు తుంది. ఈ పై రిజల్యూషను నగరాభివృద్ధి చట్టం సెక్షను 32 అనుసరించి ఎవరైనా లేఔటు ఓనరు సదుపాయములు కల్పించలేక పోయినట్లైన, అటువంటి లేఔటులో ఈ వసూలు చేసిన డవలప్మెంటు కాస్టుతో ఉడావారు ఆయా పంచాయితీల ద్వారా ఆ పనులు పూర్తిచేస్తారు. ఈ డవలప్మెంటు కాస్టు ఎంత రేటున వసూలు చేయాలనునది ఈ పై యాక్టులో గాని ప్రభుత్వం వారి ఉత్తర్వు నం.586, ఎమ్.ఎ. తే 10-5-79దిలో గాని విశదీకరించలేదు. ఈ విషయంలో ప్రభుత్వం వారికి అభ్యర్థన ఉడావారు ఈ సదరు డవలప్మెంటు కాస్టు ఎంతవసూలు చేయాలని చేసి యున్నారు. ప్రభుత్వం వారి ఆర్డరు ఇంకను రాలేదు.

ఇలా వసూలు చేసిన మొత్తం డవలప్మెంటు కాస్టు ఆయాపంచాయితీలకు యిచ్చి వారిచేత తగిన సదుపాయములు ఆయా లేఔట్లుకు కల్పించుటగాని లేక ఉడా వారే ఆయా పనులు చేపట్టుట గాని జరుగు తుంది. ఇలా వసూలు చేసిన సొమ్ము పెద్ద మొత్తంలో గాజువాక గోపాలపట్నం, ఏరియాలు నుండి వచ్చినది. ఆ సొమ్మును గాజువాక రోడ్లు వెడల్పు చేయుటకు మరియు గోపాలపట్నంలోని మరుగుదొడ్లు నిర్మించుట జరిగినది. మిగిలిన పంచాయితీల పనులకు అంచనాలు తయారు చేస్తున్నారు. అవి పూర్తైయి, ఆమోదించిన పిదప జోనలు అభివృద్ధి ప్లాను ప్రకారం పనులు చేపట్టడం జరుగు తుంది. ఈ దరిమిలా పెరిగిన ధరలు అనుసరించి ఉడా వారు తీర్మానం.12, తే 12-4-86 దిన ఈ డవలప్మెంటు కాస్టు రూ.10/-లు నుండి రూ.40/- లు చేయడం జరిగినది. ఈ తీర్మానం పై చాలా ఖపాజరు పిటీషన్లు ఉడాకు చేరినవి. ఈ పెంచిన రేటు మిక్కిలి భారమని తగ్గించమని కోరిన పిదప ఈ రేటును మరల తీర్మానం 170 తే 24-2-87దిలో రూ.40/- లు నుండి రూ.20/- లు కు తగ్గించడమైనది. ఈ పెంచిన రూ.20/- లు కూడా భారమని చాలామంది కట్టలేని కారణంగా

... 2వ పేజి

ఉడా వారు తీర్మానం నం.235, తే 1-5-87దిలో రూ.20/- నుండి రూ.10/- లకు తగ్గించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యదర్శి (మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ) వారు ఈ రేటును తగ్గించడానికి ఉడావారికి ఏవిధమైన అధికారం లేదు కనుక ఆ తీర్మానంను ప్రభుత్వం దృష్టికి తేవలసిందిగా సరియైన ఆదేశాలు ప్రభుత్వం జారీ చేస్తుంది కనుక తీసుకు రావలసిందిగా కోరారు.

ప్రభుత్వ ఉత్తర్వు నం.65, ఎమ్.ఎ. తే 5-2-87 దీనిలో ప్రభుత్వం వారు ఉడా వారికి ఈ పైనుదహరించిన అనధికార లేఅవుట్లలో పనులు చేపట్టడానికి ఎంతవరకు అవుతుందని అంచనాలు తయారు చేయమని, ఆ పనులకు ఒక్కొక్కరినుండి ఎంత వసూలు చేయవలసి ఉంటుందని, వివరములు కోరుతూ, ఆదేశాలు జారీ చేశారు. ఇలా వసూలైన మొత్తము ప్రత్యేకమైన బ్యాంకు ఎకౌంటు వేసి ఆ లేఅవుటులోనే ఖర్చు చేయవలసిందిగా కోరారు. అయితే ఈ ప్రభుత్వ ఉత్తర్వులో గాజువాక, గోపాలపట్టణంలో మిక్కిలి అభివృద్ధి చెందిన ప్రాంతంలో లేఅవుటులను గుర్తించలేని పరిస్థితులలో ఎలా వసూలు చేయాలనేది చెప్పలేదు. ఈ క్రింద విషయములు ఆమోదం గూర్చి నివేదించడమైనది.

1. ఏ లేఅవుటు ఓనర్లైన ఉడా వారి ప్లాను ప్రకారం అభివృద్ధి పనులు చేపడితే, ఆయా బిల్డింగు ప్లానుల నుండి డవలప్‌మెంటు కాస్టు వసూలు చేయనవసరం లేదు.

2. ప్రభుత్వ ఉత్తర్వు నం.65, తే 5-2-87 ది ప్రకారం ఒకంటిలో అందరివద్దనుండి ఈ అనధికార లేఅవుట్లలో వసూలు చేయమని చెప్పారు మరియు గాజువాక, గోపాలపట్నం ప్రాంతంలో ఎలా ఏ రేటును వసూలు చేయవలెను.

3. కొత్త ఏరియాలో గల లేఅవుటులో క్రమబద్ధీకరణ భాగంలో ఈ డవలప్‌మెంటుకాస్టు ప్రభుత్వ ఉత్తర్వు నం.65, తే 5-2-87 ది ప్రకారం చేయవలెను.

4. సినిమా హాళ్లు మరియు ఫ్యాక్టరీలకు సంబంధించి ఏ లేఅవుట్లలో చేరనవాటి నుండి ఈ కాస్టు ఎలా వసూలు చేయాలి?

ఈ విషయములు చర్చించి తగు నిర్ణయం గైకొనుట గూర్చి ఉడా వారిముందుంచడమైనది. మరియు ఈ అంశములు ప్రభుత్వం వారి దృష్టికి తీసుకు వచ్చి సరియైన డవలప్‌మెంటు కాస్టు ప్రభుత్వం వారు నిర్ణయించడం గూర్చి ఉడా వారి ఆమోదము కోసం ఉంచడమైనది.

30.

హరిసర

30. విశాఖ పట్టణం ~~శాశ్వత~~ స్థలములకు డవలప్‌మెంటు ఛార్జీలు వసూలు విషయములో ప్రభుత్వం వారిని వివరణ కోరుటకు తీర్మానించడమైనది. మరియు ఈ మధ్య కాలములో చ.గ.నకు రూ.10/-లు వసూలు చేయుచూ జి.ఓ.నెం.65 నిబంధనల మేరకు భవిష్యత్‌లో లేఅవుట్ల విషయములో అనుసరించవలసినదిగా తీర్మానించడమైనది.

అధ్యక్షులు.